VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER
QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 132 పేజీలు : 8
సోమవారం 20-10-2025 వెల : 5/-
హైదరాబాద్
ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక
HYDERABAD



Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం



-ఆస్ట్రేలియా పర్యటనలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

-సిడ్నీలో ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్‌తో భేటీ

-ఆంధ్రప్రదేశ్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతంపై చర్చ

-సిడ్నీలో టీడీపీ ఎన్నారైలతోనూ సమావేశమైన లోకేశ్

మిగతా 2లో

## మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి



-తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను

మిగతా 2లో

# కొంతమంది దొరల కోసమే ధరణి తెచ్చారు

-బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

-ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి

-ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి

-సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి

మిగతా 2లో



## ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ

-మాయావతి సంచలన నిర్ణయం

లక్నో (ప్రశ్న న్యూస్) బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జాతీయాధ్యక్షురాలు మాయావతి ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లక్నోలో ఆదివారం నాడు పార్టీ నాయకులతో ఆమె నిర్వహించిన కీలక సమావేశంలో మాట్లాడుతూ ఇకపై ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, కేరళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందరభంగా మాయావతి పార్టీ నాయకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి నుంచి బీఎస్పీ ప్రతి రాష్ట్రంలోనూ ఓ కూటమిలో చేరకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి - హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, కేరళ - నాయకులు పాల్గొన్నారు. మాయావతి పార్టీ నాయకులకు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీని బలోపేతం చేసే బాధ్యత పూర్తిగా నాయకులదేనని, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తమ తమ రాష్ట్రాలలో బూత్, సెక్టార్ స్థాయిలలో కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసి, క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు పార్టీకి మద్దతు ఇచ్చే 'కేడర్ ఓటు'ను మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ నుంచి వచ్చిన కార్యకర్తలకు మాయావతి ఆదేశించారు.

**ఈవీఎంలు తొలగించండి, దేశాన్ని రక్షించండి**

ఈ సమావేశంలో మాయావతి మరోసారి

మిగతా 2లో



## రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

-ఎవరెవరి సంగతి చూడాలో చూస్తామన్న కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని అధికార కాంగ్రెస్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని చెప్పారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏం చేస్తలేదని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన డెవలప్‌మెంట్ ఏం లేదని విమర్శించారు.

తాము కరోనా కాలంలో కూడా రోడ్లు

మిగతా 2లో

## విశాఖ సదస్సుపై కొత్త వ్యూహం




-దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ

-గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య

-ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన




## బీఆర్ఎస్ ముందుజాగ్రత్త

-పీజేఆర్ కుమారుడితో నామినేషన్

## 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి

-తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేస్తామన్న రేవంత్ రెడ్డి



2లో


## మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

- శిక్ష పడుతుందని మావోయిస్టు కేంద్ర కమిటీ లేఖ

-లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ సంచలన లేఖ

-మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులంటూ ఫైర్

-మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ





2లో

## దోహా చర్చలు సఫలం

-పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ



# కొంతమంది దొరల కోసమే ధరణి తెచ్చారు

హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

# విశాఖ సదస్సుపై కొత్త వ్యూహం

అమరావతి (ప్రశ్న న్యూస్) విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు**

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి

వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు.

ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు ఏపీ ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలన్నారు.ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా, భారత్ దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)గత కొన్ని రోజులుగా కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్నారు. ఇటీవల కీలక నేతలైన మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్‌లు పోలీసులు ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంచలన లేఖ విడుదల చేసింది. అందులో మల్లోజుల, ఆశన్నను విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది. శత్రవులు ఎదుట లొంగిపోయిన వారిద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది.

**విప్లవ ద్రోహులు..**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అధికార ప్రతినిధి అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల, ఆశన్న వారి అనుచరులతో కలిసి లొంగిపోయారని లేఖలో పేర్కొంది. వారిని విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకారులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా అభివర్ణించింది. శత్రువులకు లొంగిపోయిన మల్లోజుల, ఆశన్న బృందాలను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. కాగా 2 రోజుల్లో 258 మంది లొంగిపోయారని అమిత్ షా ట్వీట్ చేసిన నేపథ్యంలో ఈ లేఖ కలకలం సృష్టిస్తోంది.

**మల్లోజుల మారలేదు..**

"2011 చివరి నుంచి విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వస్తోంది. 2018లో మవోయిస్టు పార్టీ ఒకసారి తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై సొంత విశ్లేషణలతో నిర్ధరించి ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్ర కమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడూ జరిగిన కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో ఆయన తప్పుడు రాజకీయ భావనలను పార్టీ విమర్శించింది. అనంతరం ఆయన్ను పార్టీ సరిదిద్దడానికి కృషి చేసింది. 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని, అహంభావాన్ని, తీవ్రమైన పెద్దతందారీ తనాన్ని విమర్శించి వాటిని సరిదిద్దుకోవాలని కోరింది.

అయితే, 2025 మే నెలలో జరిగిన ఆపరేషన్ కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత మల్లోజులలో దీర్ఘకాలంగా ఉన్న సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేశాయి" అని అభయ్ లేఖలో పేర్కొన్నారు.

**వారిని తన్ని తరిమేయండి..**

"విప్లవానికి ద్రోహులుగా మారిన మల్లోజుల, ఆశన్నల ముఠా సరైన మార్గంలో విప్లవ ఉద్యమాన్ని పునర్మిస్తామనడం బూటకం. వాళ్లు కేంద్ర, రాష్ట్ర ఇంటజిజెన్స్ ఏజెన్సీల నియంత్రణలో ఉంటూ చేసే ప్రజా పోరాటాలు, నిర్మించే విప్లవ ఉద్యమం ప్రభుత్వ ప్రాయోజిత ప్రజా పోరాటాలుగా, విప్లవ ఉద్యమంగానే ఉంటాయి.

అందుకే ఈ విప్లవ ద్రోహులు ప్రజాపోరాటాల పేరుతో ప్రజల వద్దకు వస్తే వారిని తన్నితరమాల్సిందిగా పిలుపునిస్తున్నాం. కరార్ యుద్ధంతో ప్రాణభీతి ఉన్నవారు ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలను చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నాం. అది విప్లవ ద్రోహమే కాకుండా విప్లవ ప్రతిఘాతకత అవుతుంది. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదు" అని లేఖలో అభయ్ హెచ్చరించారు.

## 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ అనూహ్య ప్రతిపాదన చేసారు. ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని చెప్పిన రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా సవరణ అవసరమని అభిప్రాయ పడ్డారు. ఓటు హక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు పోటీ వయసు 21కి చేయటం అవసరమని రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని వెల్లడించారు.సీఎం రేవంత్ ఎన్నికల్లో పోటీ చేసే వయసు తగ్గింపు పైన కీలక ప్రతిపాదన తెర మీదకు తెచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్అన్నారు. వీరు 21 ఏళ్లకే కీలక స్థానాల్లో ఉన్న సమయంలో 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని, ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఈ వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషిచేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. అదే విధంగా ఎమ్మెల్యేల అర్హత వయసు 21 ఏళ్లకు కుదించాలని రేవంత్ కోరారు. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డును సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానం చేసారు.

## రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

వేశామని తెలిపారు. హైదరాబాద్‌లో చెత్త తీసేటోళ్లు లేరని, రోడ్ల మీద గుంతలు పూడ్చడం లేదని, కొత్తగా వాటర్ బిల్లులు వస్తున్నాయని, కరెంట్ సక్కగా ఉండటం లేదని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేయలేని వ్యక్తి, ఇంకా రెండేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు. రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా డెవలప్‌మెంట్ పేరుతో అధికార పార్టీలోకి పోయిందని ఆయన ఎవరి డెవలప్‌మెంట్ కోసం పోయాడని ప్రశ్నించారు. అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు ఎవరెవరి సంగతి చూడాలో వాళ్ళ సంగతి చూస్తామని, ఎవరెవరి బెండు తీయాలో తీస్తామని హెచ్చరించారు. ఇదివరకు మాదిరిగా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం మొత్తం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటుందని అన్నారు. ప్రజల కోరిక తప్పకుండా తీరుతుందని చెప్పారు. దోఖా చేసిన కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే మంచి మొఖా జూబ్లీహిల్స్ ప్రజలకు దొరికిందని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల ప్రజలకు కూడా తప్పకుండా అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్ - బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని దెబ్బగొట్టారని బీఆర్ఎస్ హయాంలో ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారని ఆరోపించారు. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో రేవంత్ రెడ్డి ఇలా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతుందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా అనేది పేదోళ్ల ఇండ్లు కూలగొట్టి ఫోజులు కొడుతుందని విమర్శించారు. అదే పెద్దోళ్లను భయపెట్టి పైసలు వసూళ్లు చేసి వదిలేస్తుందని ఆరోపించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని ప్రశ్నించారు. మూసీకి అడ్డంగా నిర్మాణాలు చేపడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణలు చేశారు.

## బీఆర్ఎస్ ముందుజాగ్రత్త

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అనుసరిస్తున్న వ్యూహం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా, బీఆర్ఎస్ ఒకే స్థానానికి ఇద్దరితో నామినేషన్లు దాఖలు చేయించింది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును పార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. ఆమె పార్టీ తరఫున మూడు సెట్ల నామినేషన్లను కూడా దాఖలు చేశారు. అయితే, ఊహించని పరిణామాలు ఎదురైతే పార్టీకి నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ అధిష్ఠానం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దివంగత నేత పీజేఆర్ కుమారుడు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్‌రెడ్డితో కూడా పార్టీ తరఫున నామినేషన్ వేయించింది. సాంకేతిక కారణాలతో లేదా ఇతర అభ్యంతరాల వల్ల సునీత నామినేషన్ తిరస్కరణకు గురైతే, పార్టీ తరఫున అభ్యర్థి లేకుండా పోయే ప్రమాదాన్ని నివారించేందుకే ఈ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఉప ఎన్నికను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవడం లేదు. ప్రచారాన్ని హోరెత్తించేందుకు 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు మంత్రులు, సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలకు చోటు కల్పించింది. ఇటీవల పార్టీలో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కూడా ఈ ప్రచార బృందంలో స్థానం కల్పించడం గమనార్హం. మొత్తం మీద, ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతుండటంతో ఉప ఎన్నికల వాతావరణం మరింత రసవత్తరంగా మారింది.

## ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ

ఈవీఎంలపై తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. "ఈవీఎంలు తొలగించండి, దేశాన్ని రక్షించండి" అనే నినాదాన్ని ఆమె గట్టిగా వినిపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో (ముఖ్యంగా కేరళలో) మాయావతి ఒంటరిగానే పోటీ చేస్తారని కేరళ నుంచి వచ్చిన నాయకులు మీడియాకు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నాయకులతో సంభాషిస్తూ, తమ రాష్ట్రాల్లో ఎన్నికలకు సన్నద్ధం కావాలని మాయావతి దిశానిర్దేశం చేశారు. ఈ నిర్ణయం రాబోయే బీహార్ ఎన్నికలతో పాటు ఇతర రాష్ట్రాల ఎన్నికలలో రాజకీయాలపై ప్రభావం చూపనుంది.

## దోహా చర్చలు సఫలం

దోహా (ప్రశ్న న్యూస్) సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 20 అక్టోబర్2025

## వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం

## ఆర్.ఎస్.ఎస్ సహ వ్యవస్థ ప్రముఖ్ : దావులూరి మురళి దర్ జీ





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ స్థాపన వందేళ్ల ఉత్సవాల భాగంగా, వేములవాడ ఖండ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో పథసంచలన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జీ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ"వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.1925లో విజయదశమి నాడు ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో పాటు ప్రపంచంలోని పలు దేశాలలో హిందుత్వ ఆధారిత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు.హిందుత్వం జీవన విధానం మాత్రమే కాకుండా విశ్వశాంతికి పునాది అని పేర్కొంటూ"విభిన్న మతాలను, భావజాలాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయి" అని అన్నారు.దేశ అభివృద్ధి కోసం ప్రతి హిందువు పంచ పరివర్తన సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సామాజిక సమరసత, కుటుంబ విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు వంటి అంశాలు ప్రతి కుటుంబంలో ఆచరణలోకి రావాలని సూచించారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే నెలల్లో ఇంటింటి జనజాగరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ ఉపమండలం, పరిసర గ్రామాల స్వయం సేవకులు, వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి ఈ విషయాన్ని తెలిపారు.

## ఐక్యతతో దీపావళి పండుగను ఘనంగా జరువుకుందాం

**చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు "దీపావళి పండుగ" శుభాకాంక్షలు**

**ప్రముఖ సామాజిక వేత్త :తూడి లచ్చన్న**



గంగాధర (ప్రశ్న న్యూస్)దీపాల పండుగ సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు హృదయపూర్వక "దీపావళి పండుగ" శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ఆనందం,ఐశ్వర్యం నిండాలని,ప్రతి ఇంటా వెలుగులు నిండిపోవాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ వెలుగుల్లా ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం,శాంతి,సౌభాగ్యం ప్రసరించాలని తూడి లచ్చన్న అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమం,సామాజిక సేవ తన జీవిత ధ్యేయమని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు "దీపావళి పండుగ"శుభాకాంక్షలు

## విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పాములపర్తి వేణుగోపాల చారి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాములపర్తి వేణుగోపాలచారి కరీంనగర్ జిల్లా ప్రజలకు హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ దీపావళి పండుగ ప్రతి ఇంటిలో సంతోషం,ఆనందం,సమృద్ధి నింపాలి.చీకటిపై వెలుగు, అసత్యంపై సత్యం,విషమ కాలంలో ఆశ,భరోసా అందించే దీపాలు మన జీవితాల్లో ఎల్లప్పుడూ వెలిగేలా కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో,శాంతియుతంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# దాతృత్వానికి ప్రతీకగా తూడి లచ్చన్న సామాజిక సేవా కార్యక్రమాలు

**- ప్రతీ ఆపదలో ప్రజలకు అండగా " సేవే నా ధర్మం"అంటున్న లచ్చన్న నినాదం**

**- లక్ష్మీపూర్ - రాగంపేట గ్రామాల్లో లచ్చన్న సేవా దృక్పథం**







రామడుగు / చొప్పదండి (ప్రశ్న న్యూస్)చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం,మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న ఆదివారం చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి,పేద కుటుంబాలు,బాధితులను స్వయంగా పరామర్శించారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.

**లక్ష్మీపూర్ గ్రామంలో మానవతా స్పర్శ**

రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకున్న తూడి లచ్చన్న,నిరుపేద కుటుంబానికి చెందిన ముజాహిద్ కుమార్తె వివాహానికి రూ. 10,000 ఆర్థిక సాయం చేశారు. అదే గ్రామానికి చెందిన జనగాం రమేష్ భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన,మెరుగైన వైద్య చికిత్స కోసం రూ. 5,000 నగదు సాయం అందజేశారు.

**రాగంపేటలో అనాధ బాలుడికి ఆదరణ**

అనంతరం చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి వెళ్లిన తూడి లచ్చన్న, ఇటీవల తన తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన బాలుడు ధీకొండ సాథ్విన్ కుమార్ ను పరామర్శించారు. ఆ బాలుడి పరిస్థితి చూసి చలించిన ఆయన, వెంటనే రూ. 10,000 ఆర్థిక సాయం అందించి, భవిష్యత్తులో విద్య కోసం మరింత సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన కుక్కల స్వామి మరణంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపి రూ. 5,000 ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ"సమాజంలో ఎవరు బాధలో ఉన్నా, వారికి అండగా నిలవడం ప్రతి మనిషి కర్తవ్యంగా భావిస్తాను. నా సేవలు ఎప్పుడూ ప్రజలకే అంకితం. ఎవరికైనా అవసరం ఉన్నప్పుడు నాకు తెలిసినా, సమాచారం అందించినా,నేను వెళ్లి సహాయం చేయడం నా ధర్మం అని భావిస్తున్నాను. మానవత్వమే మన పెద్ద మతం, సేవే నిజమైన పూజ" అని అన్నారు.సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ, పేదల కన్నీరు తుడుస్తున్న తూడి లచ్చన్న దాతృత్వం స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్థానిక ప్రజలు, బాధిత కుటుంబాలు, టీఎల్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ధన్యవాదాలు - బొల్లెపల్లి స్వామి గౌడ్

ఓయూ(ప్రశ్న న్యూస్)ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు విలేకరులు ఏర్పాటు సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథిగా బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.


ఈ సందర్భంగా బీసీ విద్యార్థి స్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్న జరిగిన బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన అన్ని విద్యార్థి సంఘాలకు, టీచింగ్ - నాన్ టీచింగ్ ఫ్యాకల్టీకి, అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాలకు, లెఫ్ట్, దళిత, గిరిజన, ఆదివాసి,కవులకు, కళాకారులకు, మేధావులకు, విద్యాసంస్థల అధిపతులకు, మీడియా పాత్రికేయులకు, పోలీస్ సిబ్బందికి బిసి బంద్ కు సహకరించిన ప్రతి ఒకరికి పేరు, పేరున బొల్లెపల్లి స్వామి గౌడ్ ధన్యవాదలను తెలిపారు. దీపావళి పండగ తర్వాత బిసి సమగ్రమైన కార్యచరణను ప్రకటిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ చారి, కనకాల శ్యామ్ కురుమ,కౌశిక్, గణేష్, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య దీపోత్సవం- 26 లక్షల 17వేల దీపాలతో గిన్నిస్ రికార్డు

దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. సరయూ నది తీరాన 26 లక్షల దీపాలను వెలిగించి సరికొత్త రికార్డు సృష్టించారు. 2,100 మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇచ్చారు. దీపోత్సవంలో ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆ ప్రాంతమంతా స్వర్ణమయంగా మారింది. దీపోత్సవాన్ని వీక్షించడానికి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా సరయూ నదీ తీర ప్రాంతాలు కిక్కిరిశాయి. అనంతరం ఏర్పాటు చేసిన లేజర్ షో, లైట్ షోలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.కళాకారులు రామాయణ ఘట్టాన్ని ప్రదర్శించగా ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పర్యావరణహిత టపాసులు కాల్చారు. 1100 డ్రోన్లతో చేపట్టిన ప్రదర్శన కూడా ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ దీపోత్సవం రెండు గిన్నిస్ రికార్డులు నెలకొల్పింది. 26 లక్షల 17వేల దీపాలను వెలిగించడం సహా ఎక్కువ మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇవ్వడంతో గిన్నిస్ రికార్డు దక్కింది. దీపావళి సందర్భంగా బాల రాముని ఆలయాన్ని కూడా వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. 9వ దీపోత్సవంలో భాగంగా ఈ ఏడాది 26 లక్షలకు పైగా దీపాలను వెలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నదీ తీరం వెంబడి లక్షలాది దీపాలను వెలిగించారు. దీంతో నదీ తీరంలో భక్తులతో ఘాట్‌లు కిటకిటలాడుతున్నాయి.ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలో ఉన్న కళాకారుల రథాన్ని లాగారు. దీపాలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా అయోధ్యకు ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ ఏడాది మొదటి నుంచి జూన్ వరకు 23.82 కోట్ల మంది బాలరాముడిని దర్శనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో దాదాపు 50వేల మంది విదేశీయులు ఉన్నట్లు తెలిపారు. తొలిసారి దీపోత్సవం నిర్వహించిన 2017లో మొత్తం 1.78 కోట్ల మంది సందర్శించినట్లు యూపీ పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది ఆ సంఖ్యను అధిగమించినట్లు తెలుస్తోంది.అయోధ్యలో ఇంత గొప్ప దీపోత్సవాన్ని ఎవరూ ఊహించలేదని మాజీ ఎంపి రాంవిలాస్ వేదాంతి మహారాజ్ అన్నారు. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అసాధ్యాన్ని వాస్తవంగా మార్చారని కొనియాడారు. "అయోధ్యలో ఇంతటి అద్భుతమైన భక్తి ఉత్సవం జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. మరికొందరు సైఫాయి మహోత్సవాలను నిర్వహించడం, వారి స్వంత ఇళ్లను అలంకరించడంపై దృష్టి సారించగా, యోగి అయోధ్యలో దీపోత్సవ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ, దీపాల సంఖ్య పెరుగుతూనే ఉంది. యోగి ప్రపంచవ్యాప్తంగా హిందువులను గర్వంగా నిలబడేలా చేశారు. జాతీయ సాధువుల చిరకాల కలలను నెరవేర్చారు" అని ఆయన అన్నారు. నేడు అయోధ్య వెలుగు రాజధానిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 20 అక్టోబర్2025

## యువకులు వ్యాసనాలకు దూరంగా ఉండాలి..!!

### - క్రీడాకారులకు వాలీబాల్ అందజేసిన కొర్స రమేష్..



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 19: మండలపరిధిలోని జూలూరుపాడు భగత్ సింగ్ కాలనీ యువకులకు ఆదివారం అనంతారం గ్రామానివాసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొర్స రమేష్ యువకులకు వాలీబాల్ అందజేశారు ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ. యువకులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని అన్నారు. ఆదివారం జూలూరుపాడు గ్రామ నివాసి (సీనియర్స్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి) చాపలమడుగు నరసింహారావు ఆధ్వర్యంలో జూలూరుపాడు హైస్కూల్ నందు యువకులు (క్రీడాకారులకు) వాలీబాల్ అందేశారు ఈసందర్భాగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్కు బంగారు బాటలు వేసుకోవాలని, ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామె దాని పలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి పలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆలక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చరిత్ర జర్నలిస్ట్ షేక్ బుడెన్ పాషా యువత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపు పరుగులు తీసున్న మెదక్

### మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్ అన్నారు. ఆదివారం మెదక్ మండలం మంబోజి పల్లి లో నూతనంగా ఏర్పాటుచేసిన హనుమాన్ స్టీల్ ఇండస్ట్రీస్ ను అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా హన్మంత రావ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలన లో మెదక్ అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా మెదక్ నియోజకవర్గం అభివృద్ధి లో వేగంగా దూసుకుపోతుందన్నారు.మెదక్ మరింత అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ మెదక్ అభివృద్ధి పై ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి అనేక నిధులు తెచ్చారాని, ఇంకా నిధులు తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉప్పల రాజేష్, వెంకట రమణ, బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి మాజీ కౌన్సిలర్లు లక్ష్మినారాయణ గౌడ్, లింగం, వసంత్ కుమార్, హనుమాన్ స్టిల్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు అఖిల్ రెడ్డి, అరవింద్ గౌడ్, సృజన్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ కు నోటిసులు

## మీడియా స్వేచ్ఛను హరించడమే



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రచురితం చేసిన వార్త కథనాలకు సంబంధించి ఆధారాలు వెల్లడించాలంటూ ఎడిటర్ పై పోలీసులు ఒత్తిడి చేయడం నోటీసులు జారిచేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనమి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 మెదక్ మెంబర్ సాక్షి టీవీ ప్రతినిధి భువన్ కుమార్ పేర్కొన్నారుఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎడిటర్ ధనం జయరెడ్డి కి పలుమార్లు నోటిసులు జారీ చేయడం జరిగింది వెంటనే సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను వెనుకకు తిరిగి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పోలీసులకు హెచ్చరిస్తున్నా సాక్షి టీవీ ప్రతినిధి భువన్ కుమార్.

## తల్లాడలో ఘనంగా ముస్లిం సోదరుల

## గ్యార్ మీ పండుగ వేడుకలు..



తల్లాడ, అక్టోబర్ 19 (ప్రశ్నన్యూస్) : పట్టణంలోని పాత వెలుగు ఆఫీస్ సమీపంలో పీర్ల దర్గా వద్ద ఆదివారం యాకుబ్ షావలీ గ్యార్ మీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, మహిళలు జెండాలను చేతబట్టి తల్లాడ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తల్లాడ పట్టణంలో మేళ్ల తాళాలు, డప్పు వాయిద్యాలతో జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులు తమ పండగ ఆవశ్యకతను, ఐక్యతను చాటుతూ ప్రతి ఏడాది పండుగ వేడుకలు జరుగుతాయని పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్ తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు, సంతాన ప్రాప్తి కలిగేందుకు ఈ పండగ యొక్క ఆవశ్యకత ఉంటుందని వెల్లడించారు. అనంతరం అందరూ కలిసి సంహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ మస్తాన్, బడే మియా, చాంద్ పాషా, నాగులుమీరా, ఖాన్, నాగులు, మేహారాజ్, అక్బర్, రఫీ, షరీఫ్ పాషా, బాషా, బాబు, మదార్, నజీర్, బాజీ, డాక్టర్ సైదా, చాంద్ పాషా,షేక్. పాషా, బుడే, ఆటో జానీ, యాకూబ్ పాషా లాలా, షేక్ పై జూన్, షేక్ నన్న బచ్చే,తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులకు నోచుకోని చేతిపంపులు..!!







**- గ్రామల్లో కనుమరుగవుతున్న చేతి పంపులు..**

**- చేతిపంపులు పీకి బోర్లకు మోటర్లు బిగిస్తున్న వైనం**

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 19: నాడు గ్రామాల్లో ప్రజల నీటి అవసరాలు తీర్చిన చేతిపంపులు నేడు అద్వానంగా తయారయ్యాయి. గ్రామాల్లో ప్రజలు నాడు చేతి బావులు, చేతిపంపులపై ఆధారపడి తమ త్రాగునీటి అవసరాలు తీర్చుకునేవారు. ప్రస్తుతం ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందించడం వల్ల చేతిపంపులు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులకు సరఫరా చేసే విద్యుత్ మోటార్ చెడిపోతే చేతి పంపులు పైనే ఆ గ్రామాల ప్రజలు ఆధారపడి త్రాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. అలాంటి చేతిపంపులను ప్రస్తుతం పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామాల్లో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం చేతి పంపు దగ్గరకు వెళ్లే ప్రజలు డ్రైనేజీలో ఉన్న పంపులు ద్వారా నీళ్లు ఎలా తీసుకురావడం సాధ్యమవుతుందని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని వివిధ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న చేతిపంపులను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**- మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపులు..!**

మండలంలో చేతిపంపుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చేతిపంపు నిర్వహణ గాలికి వదిలేయడంతో పలు రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి మండలానికి ఒక మెకానిక్ నియమించి చేతి పంపులు రిపేరు వస్తే బాగుచేయడానికి నియమించేవారు చేతి పంపుల అభివృద్ధికి ప్రభుత్వాలు సహకరించడం లేదు దానితోపాటు చేతిపంపు మెకానిక్ పోస్టు భర్తీ చేయకపోవడంతో వాటి నిర్వహణ బాధ్యతలు చేసేవారు కరువయ్యారు. పంచాయతీ పాలకులు త్రాగునిటీ నీటి కోసం ప్రభుత్వాలు ప్రజలకు సురక్షిత మంచినీటిని అందిస్తూ చేతి పంపులను గాలికి వదిలేసారు ప్రతి ఏటా వేల రూపాయలు ఖర్చు పెట్టి చేతి పంపులను అమర్చి, వాటిని మరమ్మత్తులు చేపట్టకపోడంతో పంపులకు ఉన్న చైన్లు, హ్యాండ్ సెట్లు, పైపులు దెబ్బతినడంతో పంపులు వృదగా ఉండిపోతున్నాయి.

**- గ్రామాల్లో చేతి పంపులు పీకి మోటర్లు బిగిస్తున్న వైనం..**

ప్రస్తుతం గ్రామాల్లో త్రాగునీరు కోసం ప్రతి ఒక్కరు మినరల్ వాటర్ కు అలవాటు పడుతూ 20 లీటర్ల క్యాన్ ఐదు రూపాయల నుండి ఇరువై రూపాయలు వెచ్చించి కొంటున్నారు ఇండ్లలో వాడుకోవడానికి మిషన్ భగీరథ నీళ్లు, పంచాయతీ సిబ్బంది వీధికి ఒకటి చోప్పున బోర్లు వేసి విద్యుత్ మోటర్లు ద్వారా ఎవరికీ అవసరం ఉంటే ఎప్పటి కప్పుడు కరెంట్ స్విచ్ వేసుకొని వారు నీళ్ల పైపు వేసుకొని వాడుకుంటున్నారు ఇది ఇలా ఉంటే గ్రామాల్లో కొందరు చేతిపంపులు పీకి మోటర్లు బిగించి వారి స్వలాభాల కోసం ఉపయోగించుకుంటున్నారు చేతిపంపులపై సంబంధిత అశ్రద్ధ చూపడంతో గ్రామాల్లో చేతి పంపులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం

### ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం,ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.ఆదివారం రామాయంపేట మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారుఫైర్ స్టేషన్లో, కేంద్రంలో పలు రకాల పరికరాల పనితీరు, వాహనాల ఉపయోగం సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది శిక్షణ, పరికరాలు, భవన భద్రతా నియమాలు వంటి అంశాలపై అధికారులకు సూచనలు అందించామన్నారు.ఆపద సమయాల్లో ప్రజలనుంచి వచ్చేటు వంటి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతారహిత సమాజంపై గడల ప్రసాద్ ఆగ్రహం

### కానిస్టేబుల్ ప్రమోద్ ను రక్షించలేని మనం - సమాజంలో విఫలమయ్యాం

### దళిత సంఘాల అధ్యక్షులు : గడల ప్రసాద్

భీంగల్ (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటుచేసుకున్న కానిస్టేబుల్ ప్రమోద్పై కత్తితో దాడి ఘటన ప్రతీ మనసుని కలవరపరిచింది. ఆ ఘటన వీడియో చూస్తే హృదయం ద్రవించక మానదు. ఆ రక్తపుమడుగులో ప్రాణం కోసం పోరాడుతున్న ప్రమోద్ సహాయం కోసం తల్లడిల్లుతుండగా, చుట్టూ నిలబడి ఉన్న ప్రజలు వీడియోలు తీయడమే పరమార్థంగా తీసుకోవడం మనిషిగా ఉండే హక్కుకే మచ్చ వేసిన దృశ్యం. ఈ నేపథ్యంలో దళిత సంఘాల అధ్యక్షులు గడల ప్రసాద్ ఆ దృశ్యం తట్టుకోలేనిదని భావోద్వేగాలతో ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ“మనకు రక్షణగా,మన ప్రాణాల కోసం రాత్రింబవళ్ళు విధులు నిర్వర్తించే ఒక పోలీస్ ప్రాణాల కోసం రోడ్డుపై వేదనతో కొట్టుమిట్టాడుతుంటే, మనం సెల్ఫోన్లతో వీడియో తీసి మానవత్వం చంపేస్తున్నాం. ఇది సమాజానికి ఒక మాయని మచ్చ.” అని, మనిషి మానవత్వం కోల్పోతున్నాడు. మానవత్వం చనిపోతే సమాజం చీకట్లో మిగులుతుంది. ఆ రాత్రి ఎవరో ఒక్కరు ధైర్యం చేసి కానిస్టేబుల్ను ఆసుపత్రికి చేర్చివుంటే ఈ చీకటినీ, ఆ కుటుంబం కన్నీటినీ తగ్గించేవారే.సమాజం తలదించుకునే స్థితి ఇప్పుడు మన ముందుకొచ్చింది. ప్రతి పౌరుడు బాధ్యతతో ప్రవర్తించి, సాయం చేయడం మన ధర్మంగా భావించాలి. మానవత్వం మళ్లీ విలువలు పొందే రోజులు రావాలి.” అని ఆకాంక్షించారు.

**చివరిగా ప్రభుత్వాన్ని కోరుతూ..**

కానిస్టేబుల్ ప్రమోద్పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించండి. కానీ అంతకంటే ముందు మన సమాజం మనసులో మానవత్వాన్ని పునరుద్ధరించే మార్పు రావాలి. అప్పుడే ప్రమోద్ త్యాగానికి గౌరవం కలుగుతుంది.” అని గడల ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.

# జమియత్ ఉలమా-ఇ-హింద్ ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరానికి విశేష స్పందన

### వందలాదిగా వచ్చి వైద్య సహాయం పొందిన ప్రజలు

### ఉచితంగా మందులు పంపిణీతో పాటు, వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

### వైద్యులను సన్మానించిన జమియత్ ఉలమా-ఇ-హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా : అబ్దుల్ కరీం

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే దృడ సంకల్పంతో కుల మతాలకు అతీతంగా జమియత్ ఉలమా-ఇ-హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పని చేస్తుందని జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కరీం స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం కొత్తగూడెం పట్టణ ఎంజీ రోడ్ ఉర్దూఘర్ శాదిఖాన లో ఇండోకేర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వందలాది మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు డాక్టర్ ఫయాజ్ ఎండీ చెస్ట్ ఫిజిషియన్, డాక్టర్ సయ్యద్ జియా హుస్సేన్ లంగ్ ఫంక్షన్ టెస్ట్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి మందులు




కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో దీర్ఘ కాలిక దగ్గు, ఆస్తమా, క్షయ (టిబి), గురక, న్యుమోనియా, ఫ్లూరర్, ఏఫ్యూషన్, సైనసైటిస్, ఛాతీ నొప్పి, షుగర్, నిద్ర సమస్య, మరియు గుండె సంబంధిత అన్ని సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమియత్ ఉలమా-ఇ-హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కరీం మాట్లాడుతూ ఇంత పెద్ద ఏర్పాట్లతో ఇండోకేర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఫయాజ్ ఎండీ చెస్ట్ ఫిజిషియన్, డాక్టర్ సయ్యద్ జియా హుస్సేన్ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారితో పాటు ఖమ్మం నుంచి ఇక్కడికి వచ్చి వైద్య పరీక్షలు చేసిన సిబ్బందినీ అభినందించారు. జమియత్ ఉలమా-ఇ-హింద్ ఎల్లప్పుడూ ప్రజలకు సేవలందించేందుకు ముందుంటుందని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసిన జమియత్ ఉలమా-ఇ-హింద్ జిల్లా సభ్యులకు, నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జమియత్ ఉలమా-ఇ-హింద్ జనరల్ సెక్రటరీ ముఫ్తీ యాసిర్ నదిం, హాఫీజ్ జలీల్, అన్వర్, అక్బర్, ముఫ్తీ రఫీక్, అస్మద్, తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సోమవారం 20 అక్టోబర్2025

### యాదగిరిగుట్టలో కూచిపూడి నృత్య ప్రదర్శన





బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) ఎనిమిది ప్రధాన భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలలో ఒకటైన కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హెూమ్స్ పేస్ 2కు చెందిన చిన్నారులు యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహ్మాస్వామి సన్నిధిలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి తమలో ఉన్న కళా నైపుణ్యాన్ని చాటారని ప్రముఖ వేధ పండితులు శ్రీరాంశర్మ తెలిపారు. ఈ ప్రదర్శనలో శర్మధ, అన్విత, ఒజస్వీ లు పాల్గోన్నారని, ప్రదర్శన అనంతరం నిర్వాహకులచే ప్రశంసా పత్రాలతో చిన్నారులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారని శర్మ తెలిపారు

## రాజన్న ఆలయంలో శృంగేరి పీఠాధిపతి పూజలు

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

**స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు**







వేములవాడ (ప్రశ్న న్యూస్)ధర్మ విజయ యాత్రలో భాగంగా శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారికి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోఆలయ అర్చకులు ఆదివారం పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజన్నకు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటిలింగాల దర్శనం చేసుకున్నారు.ఆలయ విస్తరణ,అభివృద్ధి మ్యాపులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్,జిల్లా కలెక్టర్ ఎం హరిత,జిల్లా ఎస్పీ మహేష్ బి గితే,వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు అధికారులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం








**రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయిల విస్తరించడానికి ఏర్పాట్లు**
**ఆయుర్వేద మూలికా రహస్యాలు అనే పుస్తకం ఆవిష్కరణ**
**ఆయుర్వేద పరంపర వైద్య జ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చేయాలి**
**వ్యవస్థాపక అధ్యక్షులు మాచలం లక్ష్మణ స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆచార్య హరీష్ దైవజ్ఞ, ఉపాధ్యక్షులుగా ఎనగందుల రవితేజ,**

కోరుట్ల (ప్రశ్న న్యూస్) శ్రీ రమణానంద నంద యోగ పీఠం ు సిద్ధాశ్రమమ్, కోరుట్ల లోశ్రీ భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగాశ్రీ భగవాన్ ధన్వాంతరి పూజ సర్వరోగ నివారక ఆయుష్య ధన్వంతరి హెూమం అరుదైన వనమూలికలతో అద్భుతంగా జరిగింది , అరుదైన వనమూలికలు నాటే కార్యక్రమంలో అత్యంత అరుదైన మొక్క ఏకబిల్వం మొక్కను ఆశ్రమంలో ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు హైదరాబాద్ వాస్తవ్యులు సింహాచలం లక్ష్మణ స్వామి స్వయంగా తీసుకువచ్చి నాటారు.అంతేకాదు సింహాచలం లక్ష్మణస్వామి ప్రదర్శించిన అరుదైన వనమూలికల చిత్ర ప్రదర్శన 100 మొక్కలకు పైగా ఉన్న భారీ వర్ణ చిత్ర ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది అనేక ఔషధ మొక్కల వివరాలు స్పష్టమైన ఫోటోలు దాంట్లో ఉన్నాయి..అనంతరం లక్ష్మణస్వామి రచించినఅనుభవ ఆయుర్వేద మాలికా రహస్యాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు, ఉచితంగా అందించారు. దానిలో చాలా విలువైన మొక్కలైనా ఏకబిల్వం నల్లవావిలి ఇంకా ఇతర మొక్కల వివరాలు కూడా, వాడే విధానము మొక్కల పూర్తి వివరాలు ఔషధ ప్రయోజనాలు చాలా అద్భుతంగా ఆ ధన్వంతరి భగవంతుని ముఖచిత్రంతో చాలా అద్భుతంగా ప్రచురించి ఉచితంగా పుస్తకాన్ని లక్ష్మణ్ స్వామి సంఘం తరపున అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా ఆయుర్వేద పరంపరం మూలిక వైద్య మహా సంఘం రిజిస్ట్రేషన్ పూర్తి అయిన సందర్భంగా సంఘం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సంఘంలోవ్యవస్థాపక అధ్యక్షులు మాచలం లక్ష్మణ స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆచార్య హరీష్ దైవజ్ఞ,ఉపాధ్యక్షులుగా ఎనగందుల రవితేజ,కోశాధికారిగా జిందం కమలాకర్,జాయింట్ సెక్రటరీగా ఎనగందుల హనుమాండ్లు, కార్యవర్గ సభ్యులుగాచింతలపాటి జగన్ మోహన్ రాజు,పడాల చంద్రశేఖర్ గౌడ్,చింత దేవి దాస్,కంటె లక్పతి,మామిడిపల్లి కాంతయ్య,మొదలగువారితో ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సింహాచలం లక్ష్మణ స్వామి, తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద జీవన విజ్ఞాన వికాసాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఇకనుండి విశేష కృషి చేస్తామని ప్రతి సభ్యుడు గౌరవంగా చట్టపరంగా తమ తమ విధులు నిర్వర్తించాలని ప్రతి ఒక్క సభ్యునికి అండదండగా సంఘం ఉంటుందని సంఘము ప్రతి జిల్లాకు విస్తరిస్తామని ప్రతి జిల్లాకు ప్రత్యేక ప్రతినిధులను తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇది రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయిల విస్తరించడానికి ఏర్పాట్లు కూడా చేశామని వివరించారు.

ఈ సందర్భంగా ప్రతి ఒక్క పరంపర వైద్యులు విధిగా ఔషధ మొక్కలు పెంచుకోవాలని నాటాలని పంచుకోవాలని జీవవైవిధ్య సంస్థతో కూడా సమన్వయంతో వ్యవహరించాలని అటవీశాఖ తో కూడా సమన్వయంతో ఉండాలని ప్రతి ఒక్కరికి మొక్కలపైన కల్పించి వీలైతే అందజేసే ప్రయత్నం చేయాలని ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి కోసం ఆ భగవంతున్ని ప్రార్థించి మంచి జరగాలని ఆశించాలని అందరితో కలిసి మెలిసే ముందుకు వెళ్లి ఆయుర్వేద పరంపర వైద్య జ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావడానికి ముఖ్యంగా పరంపర వైద్యులకు గుర్తింపు కోసం ఈ సంఘం కట్టబడి ఉందని అతి త్వరలోనే ఆ శుభవార్త కూడా ఉంటుందని ఎంతో విశ్వాసంతో లక్ష్మణ్ స్వామి మీడియాకు వివరించారు. ఇక పరంపర వైద్యులకు మాహార్దశరాబోతుందని వారికి కచ్చితంగా మంచి గుర్తింపు దిశగా ప్రయత్నాలు జరగబోతున్నాయని ప్రతి ఒక్కరూ వైద్యులు ఈ సంఘంలో సభ్యులుగా నమోదు చేసుకుంటే ముందు ముందు భవిష్యత్తు కార్యాచరణలో వాళ్ళు కూడా బాధ్యులుగా ఉంటారని చాలా ఉపయోగకరంగా ఉంటుందని సంఘం నిర్వహించే అనేక కార్యక్రమాల గురించి అద్భుతంగా వివరించారు. అనేక కార్యక్రమాలు ఇక వరసగా ఉంటాయని తెలియజేశారు.కోరుట్ల ఆశ్రమంలో జరిగిన ధన్వంతరి జయంతి ఉత్సవాలు చాలా ఘనంగా అద్భుతంగా జరిగాయి కాబట్టి అనేక కార్యక్రమాలకు ఇందులో శ్రీకరం చుట్టబడితే ముఖ్యంగా సంఘం ఆవిర్భావం సందర్భంగా ధన్వంతరే జయంతి రోజే ఆవిర్భావం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం సభ్యులు బాధ్యతలు స్వీకరించడం ఇందులో ప్రధాన ముఖ్య ఘట్టం అన్నారు.ఆయుర్వేద మూలికా రహస్యాలు అనే పుస్తకం ఆవిష్కరించడం ఇందులో ప్రధాన ఆకర్షణ నిలిచింది.అరుదైన వనమూలికల వర్ణ చిత్ర ప్రదర్శన కూడా దీంట్లో హైలెట్గా నిలిచింది.ఇంకా ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ ధన్వంతరి యొక్క చిత్రపటాన్ని ప్రేమ కట్టించి మరి సభ్యులకు వచ్చిన అందరికీ ఉచితంగా అందించారు స్వామి వారి ప్రసాదాలకు కూడా అందించారు.ఈ కార్యక్రమంలో ధన్వంతరి పూజ హెూమాలు ఇంకా అన్ని కార్యక్రమాలు దివిజంగా ఎంతో అద్భుతంగా శ్రమ కూర్చు నిర్వహించిన ప్రధాన కార్యదర్శి ఆచార్య హరీష్ దైవజ్ఞ ని లక్ష్మణ స్వామి ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా సంఘ సభ్యులు ఎంతో కష్టపడి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసినందుకు ఒక్కొక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేసి వారందరికీ బాధ్యతలు అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో ధన్వంతరి మహా హెూమం నిర్వహించిన ప్రధాన కార్యదర్శి ఆధ్యాత్మిక విషయాలను ఆయుర్వేదం ఆధ్యాత్మికంగా ఎలా ఉంది ధన్వంతరి యొక్క ఆవిర్భావ విశేషాలను హెూమం వల్ల వచ్చే అద్భుతలను ఆయుర్వేద జీవనం వైవిధ్యానికి అన్ని విషయాలను చాలా అద్భుతంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ధన్వంతరి ప్రార్థన ధన్వంతరి గీతాలను కూడా లక్ష్మణస్వామి రచించిన గీతాలను ఆవిష్కరించారు ధన్వంతరి మూలమంత్రాలు వాటికి అర్థము ఆ గీతాలలో స్పష్టంగా వివరించారు ఆయుర్వేద విజ్ఞానాన్ని ప్రచారం చేయడానికి ఒక అద్భుతమైన అస్థిరంగా లక్ష్మణ్ స్వామి రచిస్తున్న వ్యాసపరంపరలో పుస్తకాలు అంతేకాకుండా ఆయుర్వేద గీతాలు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయని అద్భుతమైన కవి రచయిత అయిన పరంపర వైద్యులు కూడా ఆయన సింహాచలం లక్ష్మణస్వామి ని ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

# దీపావళికి ట్రిప్ ప్లాన్ చేశారా? టైగర్ రిజర్వ్ పార్క్ కు వెళ్తున్నారా? అయితే కేటుగాళ్లతో జర జాగ్రత్త!

దీపావళికి హాలీడే ట్రిప్ ప్లాన్ చేశారా? టైగర్ రిజర్వ్ పార్క్లో సఫారీతోపాటు నైట్ స్టే చేయాలనుకుంటున్నారా? అది కూడా ఉత్తర్ ప్రదేశ్లోని రామ్నగర్ కార్బెట్ టైగర్ రిజర్వ్ పార్క్కు వెళ్లాలనుకుటున్నారా? అయితే మీరు జాగ్రత్తపడాల్సిందే. ఎందుకంటే సఫారీతోపాటు నైట్ స్టే బుకింగ్ ముసుగులో చాలా మంది నకిలీ ఏజెంట్లు పనిచేస్తున్నారు. వారంతా పర్యాటకులను మోసం చేస్తున్నారు.ఇటీవల దిల్లీ, కేరళకు చెందిన ఇద్దరు పర్యటకులు రూ.లక్షల్లో మోసపోయారు. దీంతో లబోదిబోమని పోలీసులను ఆశ్రయించినా, తమ ఫిర్యాదులను వారు తీవ్రంగా పరిగణించడం లేదని చెబుతున్నారు. ఈ విధంగా మోసగాళ్లకు ధైర్యం ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అసలేం జరిగింది? వారిద్దరు ఎలా మోసపోయారు? మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.మొదటి కేసు: దిల్లీలోని సఫ్దర్జంగ్ ఎన్క్లేవ్ నివాసి నిఖిల్ మెహ్రా 2025 జనవరిలో కార్బెట్ను సందర్శించాలని అనుకున్నాడు. సఫారీ, రాత్రి బస బుక్ చేసుకోవడానికి అతడు రామ్ నగర్కు చెందిన ఒక యువకుడిని సంప్రదించాడు. ఆ యువకుడు మే 8 నుంచి 11 వరకు, మే 23 నుంచి 25 వరకు, మే 29 నుంచి జూన్ 1 వరకు రాత్రి బస బుక్ చేసుకున్నాడు. రూ.1.32 లక్షల మొత్తాన్ని కోట్ చేశాడు. నిఖిల్ గూగుల్ పే ద్వారా యువకుడి ఖాతాకు డబ్బును బదిలీ చేశాడు.కొన్ని రోజుల తర్వాత, నిందితుడు



అతడికి నకిలీ కార్బెట్ పార్క్ పర్మిట్ను పంపాడు. అయితే, నిఖిల్ కార్బెట్కు వచ్చినప్పుడు, ఆ పర్మిట్ నకిలీదని తేలింది. ఆ తర్వాత మే 27న రామ్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కానీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరాశ చెందాడు. ఫిర్యాదు బీజేపీ నాయకుడు మదన్ జోషికి చేరినప్పుడు, నిందితుడిని పిలిపించారు. విచారణలో, ఆ యువకుడు తన తప్పును అంగీకరించి, కొంత డబ్బు తిరిగి ఇస్తానని హామీ ఇచ్చాడు.

రెండో కేసు: ఇప్పుడు అక్టోబర్ 12న అదే యువకుడు కేరళకు చెందిన మనోజ్ అనే పర్యాటకుడిని రాత్రి బస పేరుతో రూ.80,000 మోసం చేశాడు. మనోజ్ ప్రకారం, అతడికి కూడా నకిలీ పర్మిట్ కూడా ఇచ్చాడు. దీంతో నిందితుడు సగం మొత్తాన్ని తిరిగి ఇచ్చాడు. కానీ రూ.45,000 ఇంకా బకాయి ఉంది. జిమ్ కార్బెట్లో వన్యప్రాణుల ఫొటోగ్రఫీ పర్యటనలను ప్రచారం చేస్తూ నకిలీ ఇన్స్టాగ్రామ్ ఐడీని సృష్టించడం ద్వారా యువకుడు మోసానికి పాల్పడ్డాడని తెలుస్తోంది.అయితే ఈ ఘటనల తర్వాత కార్బెట్ నేషనల్ పార్క్ అధికారులు పర్యాటకులకు హెచ్చరిక ఇచ్చారు. బుక్ చేసే ముందు కేవలం ఆఫీషియల్ వెబ్సైట్ ఉపయోగించమని చెప్పారు. అనధికారిక ఏజెంట్లకు బలి కాకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. ఏజెంట్లు లేదా ప్రైవేట్ వెబ్సైట్ల బారిన పడవద్దని సూచించారు.

నైట్ స్టే బుక్ చేసే ముందు ఎల్లప్పుడూ అధికారిక వెబ్సైట్ను ఉపయోగించండి.ఫేక్ ఈమెయిల్, సోషల్ మీడియా ప్రొఫైల్లను గమనించండి.

ఏజెంట్ ద్వారా బుక్ చేసుకునే సందర్భంలో, ఫిర్యాదు చేయదగిన రసీదు లేదా కాంట్రాక్ట్ ఉండేలా చూడండి.

ఏదైనా ఫేక్ డాక్యుమెంట్ లభించినా, తక్షణంగా పోలీస్ ఫిర్యాదు చేయండి.సోషల్ మీడియాలో నకిలీ ఆఫర్స్కు బలి కాకుండా జాగ్రత్త వహించండి.ఏజెంట్లకు బలి కాకుండా, అధికారిక వెబ్సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవడం అత్యంత ముఖ్యం. లేకపోతే, లక్షల రూపాయలు మోసపోయే ప్రమాదం ఉంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 20 అక్టోబర్2025

# చీరకట్టులో హాట్ డోస్ పెంచిన కీర్తి కుల్హారి!



చీరకట్టులో హాట్ డోస్ పెంచిన కీర్తి కుల్హారి! ఎల్లో కలర్ స్లీవ్ లెస్ బ్లౌజ్ తో పలు రంగులు కలయికలో ఉన్న సారీ కట్టుకొని ఉన్న ఫోటోలను ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది.. భాషతో సంబంధం లేకుండా ఈమధ్య సెలబ్రిటీలు అన్ని భాషలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలలోనే కాదు ఇటు సోషల్ మీడియా వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే మరుగున పడ్డ హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా పుణ్యమా అని సెలబ్రిటీలుగా మారుతూ తమ పాపులారిటీని పెంచుకుంటున్న విషయం తెలిసిందే. తద్వారా అవకాశాలు కూడా అందుకుంటూ ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీలు అయిపోతున్నారు..ఈ క్రమంలోనే ఇప్పుడు మరో హీరోయిన్ కూడా తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. %ూశ్రీంశీ =ముం% - డెబ్యూతోనే స్టార్ హీరో వారసుడు ఓ సంచలనం! ఈమె ఎవరో కాదు బాలీవుడ్ నటి కీర్తి కుల్హారి. ఈమె అంటే సౌత్ ప్రేక్షకులకు తెలియకపోవచ్చు. కానీ బాలీవుడ్ లో పలు వెబ్ సిరీస్ లు, సినిమాల ద్వారా ఫేమస్ నటిగా గుర్తింపు పొందింది. అయితే అలాంటి ఈ హీరోయిన్ తాజాగా తన నెక్స్ట్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా చీర కట్టుకొని అద్భుతమైన లుక్ తో సోషల్ మీడియా అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది.. ఎల్లో కలర్ స్లీవ్ లెస్ బ్లౌజ్ తో పలు రంగులు కలయికలో ఉన్న సారీ కట్టుకొని ఉన్న ఫోటోలను ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది.. %ూశ్రీంశీ =ముం% - పెళ్లికాని ప్రసాద్ భార్యభర్తల బంధం గురించి ఇలా! ఈ ఫోటోలలో ఎద అందాలతో పిచ్చెక్కిస్తూ యూత్ ని అట్రాక్ట్ చేస్తుంది.. ఈ ఫోటోలకు క్యాప్షన్ గా జీవితంలో కఠిన శ్రమ, గొప్ప ప్రేమ అనేది చాలా అరుదు అంటూ క్యాప్షన్ పెట్టింది. అలాగే తన కొత్త మూవీ ఫుల్ ప్లేట్ కూడా అలాంటిదే అని, అందులో నటించినందుకు గర్వపడుతున్నాను అంటూ రాసుకు వచ్చింది. ప్రస్తుతం కీర్తి కుల్హారి ఇంస్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరల్ గా మారడమే కాకుండా ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా అందర్నీ ఆకర్షిస్తుంది.

# 45ఏళ్లలో కూడా సింపుల్ లుక్ తో ఆకట్టుకుంటున్న కరీనాకపూర్!



45ఏళ్లలో కూడా సింపుల్ లుక్ తో ఆకట్టుకుంటున్న కరీనాకపూర్! ఈ క్రమంలోనే 45 ఏళ్ల వయసు వచ్చినా కూడా ఇంకా తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది : ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఒకరి తర్వాత మరొకరు గ్లామర్ వలకబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అంతేకాదు అత్యధికంగా ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఇంస్టాగ్రామ్ లో కూడా రికార్డులు క్రియేట్ చేస్తున్నారు. ఒకసారి సింపుల్ లుక్ లో కనిపిస్తారు.. మరొకసారి అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటారు. ఈ క్రమంలోనే 45 ఏళ్ల వయసు వచ్చినా కూడా ఇంకా తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది కరీనాకపూర్. ఇటీవలే 45వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న ఈమె.. తాజాగా సింపుల్ లుక్ లో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. డెబ్యూతోనే స్టార్ హీరో వారసుడు ఓ సంచలనం! కరీనా కపూర్ ప్రింటెడ్ క్రీం కలర్ చీర ధరించి.. దానికి కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ముఖ్యంగా జుట్టు అలా లీవ్ చేసి.. సింపుల్ స్టైల్ తో ఫాలోవర్స్ మనసు దోచుకుంది. తాజాగా కరీనాకపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. కరీనాకపూర్ విషయానికి వస్తే రణధీర్ కపూర్, బబితల కుమార్తె. ఈమె సోదరి ఎవరో కాదు కరిష్మా కపూర్. రొమాంటిక్ , కామెడీ మొదలు క్రైమ్ డ్రామా వరకు ఎన్నో సినిమాలు చేసిన ఈమె ఎన్నో అవార్డులు కూడా అందుకుంది. బాలీవుడ్ హీరోయిన్లలో ఒకరిగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. అత్యధిక పారితోషకం తీసుకునే హీరోయిన్గా కూడా పేరు దక్కించుకుంది. %ూశ్రీంశీ =ముం% - పెళ్లికాని ప్రసాద్ భార్యభర్తల బంధం గురించి ఇలా! కరీనాకపూర్ కెరియర్ విషయానికొస్తే.. 2000 సంవత్సరంలో వచ్చిన రెఫ్యూజీ అనే సినిమాతో అరంగేట్రం చేసింది. ఇక 2001లో చారిత్రాత్మక చిత్రం అశోకాలో కూడా నటించింది. అదే ఏడాది కభీ ఖుషి కభీ గం అనే సినిమా చేసి.. భారీ బ్లాక్ బస్టర్ ను అందుకుంది. ఆ తర్వాత ఒకేలాంటి పాత్రలు చేయడంతో కొన్ని సినిమాలు పెద్దగా ఆడలేదు. దాంతో మళ్లీ యూ టర్న్ తీసుకుని విభిన్నమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను అలరించింది. కరీనా కపూర్ బాల్యం, విద్యాభ్యాసం విషయానికి వస్తే.. జమ్నాభాయ్ నర్సి స్కూల్లో అలాగే డెహ్రాడూన్ లోని వెల్హం గర్ల్స్ స్కూల్లో చదువుకుంది. అయితే ఈమె తన తల్లిని తృప్తి పరచడానికే స్కూల్ కి వెళ్లే దాన్ని ఎన్నోసార్లు చెప్పుకొచ్చింది కూడా.. గణిత శాస్త్రం తప్ప తనకు అసలు చదువు అంటే పెద్దగా ఇష్టం ఉండదని, ఒకానొక సమయంలో కరీనా చెప్పుకొచ్చింది. ముంబైలో రెండేళ్లు కామర్స్ చదివిన ఈమె.. ఆ తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో మైక్రో కంప్యూటర్స్ లో మూడు నెలల సమ్మర్ కోర్స్ చేసింది. తర్వాత న్యాయ శాస్త్ర విద్య వైపు మక్కువ పెంచుకొని.. ముంబై ప్రభుత్వ లా కళాశాలలో చేరింది . అలా నెమ్మదిగా చదువుపై ఇష్టం పెంచుకొని ఒక సంవత్సరం చదివాక.. తనకు ఇష్టమైన నటన వైపు కెరియర్ మలుచుకుంది. ఇక దాంతో చదువు మధ్యలోనే ఆగిపోయింది.

# సమంతను పట్టుకొని అంత మాట అన్నాడా..?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో సమంత ఒకరు. ఆమెకు కేవలం తెలుగులోనే కాకుండా, దక్షిణాదిన విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫ్యామిలీ మేన్ 2 వెబ్ సిరీస్ తర్వాత ఆమెకు నార్త్ లోనే ఫాలోయింగ్ కూడా పెరిగిపోయింది. అందుకే ఆమెకు ఇప్పటికీ వరస ఆఫర్లు వస్తున్నాయి. రీసెంట్ గా ఆమె విజయ్ దేవర కొండతో కలిసి కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ ట్రైనర్ ఖుషీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్ ఇండియాలో పూర్తి చేసిన తర్వాత సమంత అమెరికా వెళ్లారు. నిజానికి చికిత్స నిమిత్తం ఆమె అమెరికా వెళ్లారు. అయితే, పనిలో పనిగా ఆమెను మూవీ టీమ్ ప్రమోషన్స్ చేయమని కోరారు. దీంతో, అమెరికాలో ఉన్న ఇండియన్స్ తో గ్రీట్, మీట్ ఈవెంట్ లో పాల్గొన్నారు. ఆ ఈవెంట్ లో పాల్గొన్నందుకు సమంతకు 25వేల డాలర్లు చెల్లించారు. బెజవాడ బ్యూటీ లండన్ లో ఎండీ చేస్తోందా? రూల్స్ ప్రకారం ఆమె దాదాపు రెండు గంటలు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనాలి. అయితే, కేవలం గంటన్నర ప్రోగ్రామ్ లో ఉండి, ఆ తర్వాత వెళ్లిపోయిందట. అయితే, సమంత లగేజ్ బాధ్యత అంతా ఆమె మేనేజర్ తీసుకున్నారు. సమంత కారు వెనక ఈ లగేజ్ ఉన్న కారు వెళ్లాల్సి ఉండగా, దానిని ఈవెంట్ ఆర్గనైజర్లు దాదాపు గంటపాటు నిలిపివేశారు. ఆ తర్వాత ఆ కారును కూడా వెళ్లనిచ్చారు. అయితే, సమంత వెళ్తున్న కారు డ్రైవర్ కి ఫోన్ చేసిన ఈవెంట్ మేనేజర్ ఆమెను ఓ బూతు పదంతో తిట్టాడట. ఆ సమయంలో కారులో బ్లూటూత్ ఆన్ లో ఉండటంతో, ఆ మాట సమంత చెవిన కూడా పడింది. ఆ మాట విని ఆమె చాలా బాధపడినట్లు తెలుస్తోంది. అయినా కూడా, ఆ విషయంలో ఆమె ఎవరికీ ఫిర్యాదు చేయలేదని సమాచారం. డబ్బులు తీసుకొని, చెప్పిన సమయం వరకు ఉండలేదనే అతను తిట్టినట్లు తెలుస్తోంది. అయినా కూడా అలా బూతులు తిట్టడం కరెక్ట్ కాదు కదా అనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. కానీ, సమంత ఎంత బాధపడినా, ఈ విషయాన్ని పెద్దది చేయాలని అనుకోకపోవడం విశేషం. ఇక, ఇక, ఈ మూవీ సెప్టెంబర్ 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ ట్రైనర్. ఈ మూవీ లో సమంత, విజయ్ ల నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఫ్యాన్స్ కి మాత్రం విపరీతంగా నచ్చేస్తోంది.

# ఉద్యమంలా.. ఉద్యోగం!



ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహోద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం' అంటున్నారు స్వర్ణలత..

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**

అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.

**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే, వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.



తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ – ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.


రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం-కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా- ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.





PRAJA PRASHNA
ప్రజా ప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 20 అక్టోబర్2025

# బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు

## -పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో కూడిన 'మహాగట్బంధన్' కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఈసారి ప్రజలు ఆ కూటమిని తిరస్కరించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆయన పశ్చిమ చంపారన్ జిల్లాలోని నూతన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించారు. అక్కడ మహాకూటమి తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, నితీశ్-బీజేపీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, వారిది అసమర్థ పాలన అని విమర్శించారు. రాష్ట్రంలో పెరిగిపోయిన నిరుద్యోగం వల్ల యువత తీవ్ర నిరాశలో ఉందని, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. "దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బీహార్ యువకులే కనిపించడానికి ఇదే కారణం. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు. ఇటీవల ప్రధాని మోదీ మహిళలకు తాయిలాలు ప్రకటించడం చూస్తే, వారు తమ ఓటమిని ముందే అంగీకరించినట్లు స్పష్టమవుతోందని పొంగులేటి ఎద్దేవా చేశారు. బీజేపీ-జేడీయూ పొత్తు కేవలం అధికారం పంచుకోవడం కోసమే తప్ప, ప్రజల సంక్షేమం కోసం కాదని ఆరోపించారు. సీఎం నితీశ్‌కుమార్ నీతిబాహ్య రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే బీహార్ ప్రజలను చైతన్యపరిచారని, రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణాన్ని ప్రజల ముందు ఉంచి మహాగట్బంధన్ విజయానికి బాటలు వేశారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు ఆయన పట్నాలోని కాంగ్రెస్ వార్ రూంలో స్థానిక నేతలతో సమావేశమై ఎన్నికల వ్యూహంపై చర్చించారు.

# ఆర్టీఏ చెక్‌పోస్టుల్లో అవినీతి బాగోతం

## -ఏసీబీ దాడులతో బట్టబయలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణవ్యాప్తంగా పలు రవాణా శాఖ (ఆర్టీఏ) చెక్‌పోస్టులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శనివారం రాత్రి మెరుపుదాడులు నిర్వహించారు. ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ ఏజెంట్లను నియమించుకుని లారీ డ్రైవర్లు, క్లీనర్ల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో ఈ సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని రూ. 4.18 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ వర్గాల కథనం ప్రకారం, రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని చెక్‌పోస్టుల వద్ద అధికారులు లంచాలు తీసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో అక్టోబర్ 18, 19వ తేదీల మధ్య రాత్రి సమయంలో ఏకకాలంలో 12 చెక్‌పోస్టులపై సోదాలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని విష్ణుపురం (వాడపల్లి), సూర్యాపేట జిల్లా కోదాడ, నారాయణపేట జిల్లా కృష్ణా, ఆదిలాబాద్ జిల్లా భోరజ్, నిర్మల్ జిల్లా భైంసా, కొమరం భీం%-%ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, కామారెడ్డి జిల్లాలోని సలాబత్‌పూర్%-%మద్నూర్, పెండ్యాల, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, భద్రాద్రి%-%కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, అశ్వారావుపేట, ఖమ్మం జిల్లాలోని ముద్దుగూడెం (పెనుబల్లి) చెక్‌పోస్టుల్లో ఈ తనిఖీలు జరిగాయి. ఈ చెక్‌పోస్టుల వద్దకు వచ్చే లారీ డ్రైవర్లు తమ వాహనాలను సులభంగా దాటించుకోవడానికి అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు ఏసీబీ విచారణలో తేలింది. అధికారులు తమ విధులను పక్కనపెట్టి, ప్రైవేట్ ఏజెంట్ల ద్వారా ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఏసీబీ తమ నివేదికలో పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం రూ. 4,18,880 లెక్కచూపని నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అవినీతి వ్యవహారంలో పాలుపంచుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు ఏసీబీ వెల్లడించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను ఏసీబీ కోరింది. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), ఎక్స్ ఖాతా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.

# పోలీస్ స్టేషన్ లకు భవనాల కష్టాలు

- ప్రజలకు, సిబ్బందికి ఇబ్బందులు
- శాశ్వత భవనాల నిర్మాణం అత్యవసరం
-మూడు స్టేషన్ లు, ఏసీపీ కార్యాలయంతో ప్రాంగణం గజిబిజి




తార్నాక (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగర పరిధిలోని పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు స్థలాల సేకరణ కత్తి మీద సాముల మారింది. కబ్జా చేసే వాళ్లకు మాత్రం ప్రభుత్వ స్థలాలు, పార్కులు దర్జాగా కబ్జా చేసి నకిలీ పత్రాలతో భవనాలు నిర్మిస్తున్నారు కానీ ప్రభుత్వానికి సంబంధించిన పలు విభాగాల నిర్వహణకు మాత్రం ప్రభుత్వ స్థలాలు దొరకకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో కాచిగూడ ఏసిపి కార్యాలయం, నల్లకుంట, చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటైన నేపథ్యంలో నాలుగు పోలీస్ స్టేషన్లు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమయ్యాయి. ప్రస్తుత పరిస్థితి వల్ల స్థానికులు, వాహనదారులు, అలాగే పోలీసు సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిత్యం సందర్శకుల వాహనాలు, పోలీసుల వాహనాలతో స్థలమంతా కిక్కిరిసి పోవడం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు కా చాలా ఇరుకుగా ఉండడంతో సిబ్బందికి అధికారులకు అసలు సరిపోవడం లేదని అధికారులు సేదతీరడానికి కూడా గదులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలకు పార్కింగ్ సరిపోక రోడ్డు ట్రాఫిక్‌ను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు స్థానికులు, సందర్శకులు మాట్లాడుతూ ప్రతి రోజు ఇలాంటి వాహన ఘర్షణలు, పార్కింగ్ సమస్యలు, సర్దుబాటు సమస్యలు మానసిక ఒత్తిడి కలిగిస్తున్నాయని తెలిపారు. పోలీసులు తమ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేయడానికి సంకోచిస్తూ ఉన్నప్పటికీ, సమస్యను పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసే ప్రయత్నాల దిశగా ఉన్నత అధికారుల్లో సానుకూల స్పందన లేకపోవడం సిబ్బందిలో మానసిక ఆందోళనకు కారణమవుతోంది. వారిలో కొందరు ప్రతి రోజు వచ్చే సందర్శకులు, పోలీస్ వాహనాలు, ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసిన వాహనాలు రోడ్ల పరిస్థితులు సురక్షిత, సమర్థవంతమైన పోలీసింగ్ కి ప్రతికూలంగా ఉన్నాయని వెల్లడించారు.

ప్రజల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని నల్లకుంట, చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను వారి ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు శాశ్వత భవనాలను నిర్మించాలి. ఈ చర్యలు తీసుకోవడం ద్వారా, స్థానికులు, వాహనదారులు, పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తగ్గుతాయి. అలాగే నగరంలో పోలీస్ సిబ్బందికి సమర్థవంతమైన, సురక్షిత వాతావరణం ఏర్పడుతుంది. నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్థలంలో కొత్తగా సెల్లర్ తో పాటు 5 అంతస్తుల వరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులకు ఈ సమస్యపై వెంటనే దృష్టి పెట్టాలని ప్రజలు, స్థానికులు, పలువురు సందర్శకులు, సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ చర్యలు తీసుకోవడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరులో పెరుగుదల, సామాజిక భద్రతలో మెరుగుదల, నగరంలో వాహన, ట్రాఫిక్ సమస్యల తగ్గుదలకు దోహదపడుతుందని పలువురు ప్రజలు భావిస్తున్నారు.

# కల్లుగీత అమరుల స్ఫూర్తితో హక్కులకై పోరాటం

### ముఖ్యమంత్రి కల్లు గీత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలి

### కల్లు గీత కార్మిక సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవాలు

### జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు



ములుగు(ప్రశ్న న్యూస్) కల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కలుగీత కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ 68 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికుల హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా నిరంతరం పోరాటం చేసే సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని ఈ సంఘం కల్లుగీత ఆమరుల స్ఫూర్తితో పనిచేస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి కొనుగోలు పథకం తక్షణమే కొని ఇవ్వాలని ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెఫ్టీ మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే సర్దార్ సర్వాయి పాపన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కల్లుగీత కార్మిక న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు గీతా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ వచ్చావాయి సారయ్య గౌడ్. మద్దెలబిలు మల్లు గౌడ్. ధోనికేలా రాఘవులుగౌడ్. కందుల బాబు గౌడ్. ధోనికేలా మల్లికార్జున్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్. రంగు సత్యనారాయణ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్.. తాటి నవీన్ గౌడ్ చిక్క అశోక్ గౌడ్. గట్టు శంకర్ గౌడ్. మునిగాల వెంకటేష్ గౌడ్. గాజుల ఈశ్వర్ గౌడ్. రామగోని నరేందర్ గౌడ్. లోడే శ్రీనివాస్ గౌడ్. కక్కెర్ల వెంకటేష్ గౌడ్. తాటి లచ్చులు. శ్రీధర్ గౌడ్. మారగోని రాజు గౌడ్. తాటి రాజశేఖర్ గౌడ్. తాటి కనకసేన గౌడ్ మొక్క రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో యాదవులది కీలక పాత్ర

## -వారికి సముచిత స్థానం కల్పిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ కార్యక్రమంలో పాల్గొని, యాదవుల పాత్రను , వారి సామాజిక ప్రాధాన్యతను కొనియాడారు. యాదవుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**యాదవులకు అండగా ప్రభుత్వం..**

హైదరాబాద్ ఇందిరా పార్క్ , ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ సంస్థ నిర్వహించిన ఈ సదర్ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఉపన్యాసం ఇచ్చారు. సదర్ ఉత్సవాలకు గొప్ప చరిత్ర ఉందని, ఈ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని యాదవ సోదరులు కోరినప్పుడు వెంటనే ఆమోదించి, నిధులు కూడా కేటాయించినట్లు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. యాదవుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారడంలో యాదవుల అండ ఉందని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. నమ్మిన వారి కోసం ఎంతటి కష్టం, నష్టం వచ్చినా వెనకడుగు వేయకుండా యాదవులు అండగా నిలబడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో యాదవుల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన నొక్కి చెప్పారు.

**యాదవులకు సముచిత స్థానం హామీ..**



ముఖ్యమంత్రి తన ఉపన్యాసంలో యాదవుల సంక్షేమం, సామాజిక న్యాయంపై ప్రభుత్వ నిబద్ధతను తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధిలో యాదవులు చూపిస్తున్న పాత్రను గుర్తించి, ప్రభుత్వంలో వివిధ సంస్థలలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. వైభవంగా జరిగిన కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి సహా వాకిటి శ్రీహరి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సదస్సు యాదవ సమాజం ఐక్యతను మరియు సాంస్కృతిక విలువలను ప్రతిబింబించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588